“ బిందెనుండి తొణకలేదుగాని నీకంటినుండి తొణికింది కన్నీటి చుక్క ! నీకగుపించడం లేదేమో రిక్క ? ప్రతిఫలిస్తూవుంది కంటి దిగువాయనే. నేతుడిచేస్తానుండ ” న్నాడు నరసిములు. “ ఎందుకులే రెప్పలప్పళిస్తే అదే పడిపోతది. కనిపెట్టావూ నీవు ? కాడుమీద సరిగా గుర్రం లగించినప్పుదేదో ఆకట్టె పరమ రహస్యంగా అడిగినట్టయింది. దాని చెయి పయికి లెగిసింది. ఈనాయెద పట్టెంత బిగించి ఘనీభవింపజేసినా కరక్క మానిందికాదు. అబ్బా ఈకంటి నీరు తొణికింది కామోసు.... రెండు కళ్ళనూనా ? ఇస్ ! శరీరసాధక మెంతచేస్తేనేమి? వెచ్చగా కంటినీరు తొణక్క మానిందికాదు. ఈవెలితి కనిపెట్టి తెరువర్లు విలడీసి ప్రశ్నించరుగదా ?” అని యనుకొంది అతి అమాయకంగా. అనుకొంటూ నొకానొక వింతచింతతో సుబ్బులు గుర్రాన్నిదిగి నరసిమ్ములునుండి విడి వడి ఊరి మాటుమణుపులో తన కంటినీరు తుడుచుకొంటూ గిము సేరుకుంది.

ఆపె యెదదవెలితి కనిపెట్టిన వారెవరున్నూ మతిలేరు. అందరూ ఆమె తెచ్చిపెట్టిన మంచినీళ్ళ బిందుబిందె చూచి రేపకడ సంతుష్టులైనవారలే !

.... .... .... .... ....

# అమృత హారతి

కృష్ణమోహన్ మదరాసు తిరువళిక్కేణి, కార్ స్ట్రీటు యువక రత్నం వైష్ణవమతస్థుడు. పచ్చని దేదీప్యమానమైన శరీరం

కంటె ఎక్కువ వుండవు. ఆ పార్థసారథి స్వామివారి కోవెల్లో ఏ వుత్సవం వచ్చిందన్నా అతందే సౌమ్ము. అతందే హక్కు. తిన్నగా గర్భగుడిలోకి వెళ్ళిపోయి స్వామివారిని సందర్శించి శఠకోపం స్వయంగా యందుకొని రావాలి. అందాకా ఎంతమంది జనం అడ్డున్నా తోసుకుపోవలసిందే. జబ్బపుష్టి బండతనం చూపిస్తూ. తక్కిన ప్రజలకు యటువంటి ప్రవర్తన కిట్టదు. "అందరూ చూస్తారు దేవుణ్ణి. ఊః! మీదకు తోసుకువస్తా రేమిటి? ఉండండి కొంచెంసేప" ని ముందువాళ్ళు వెనక వాళ్ళను నెట్టుతూంటే వెనకవాళ్ళు—"ఎంతసేపు చూద్దం దేవుణ్ణి. అస్తమానం మీరేనా?" అని తోసుకుపోతూంటారు మీదిమీదికి. త్రొక్కిళ్ళాటలోపడి నలిగిపోయినవాళ్లు, తొలగి పోయినవాళ్ళు వేలకువేలు యగపిస్తారు. ఈ రద్దీ ముక్కోటి ఏకాదశి పొద్దు. వైకుంఠద్వారం తెఱచివుండే కాలమందు యపరి మితం. ఆవేశపూరితం కూడాను.

కృష్ణమోహన్‌కు ఆ సంవత్సరమే వివాహమై చక్కటి భార్య కాపరానికి వచ్చింది. మార్గశిరమాసంలోనే యతగాడు బ్రహ్మచర్యం వదలి గృహస్థాశ్రమంలో పడ్డాడు. ప్రియురాలే తాను తానే ప్రియురాలుగా ఓనెల నెల పదేనురోజులు విలాప కాలం వెళ్ళబుచ్చినారు నూతన దంపతులు. బాహ్యప్రపంచం వారిద్దరకూ కూడా ఆ కాలంలో ఏమాత్రం కనిపించిందిలేదని మనమనుకున్నా అతిశయోక్తికాదు.

కృష్ణమోహన్ భార్యపేరు వినాలని పాఠకు లప్పుడే తహతహపడుతూన్నట్టు నాకు టెలివిజన్‌ద్వారా కనిపిస్తూంది! ఆమెపేరు విద్యుద్దమ్మాళ్. నిజంగాకూడా ఆమె శరీరం క్షణాని

కోమో స్తరు మెఱపు మెరుస్తూంటుంది. కామదేవునియొక్క సమ్మోహనాస్త్రప్రయోగం లేకుండానే చూపర కామె పెదవుల మూత గులాబిరేకులు 'తేనెపోసి మణచి లకోటాచేసినట్టు అగపిస్తుంది కళ్ళచూపు నిరాశ్రయభావందాల్చి ప్రతీవ్యక్తి చూడ్కితోనూ సమేలమౌతూన్నట్టు చలిస్తుంది. చెవల్ని కొహినూర్ కిశోరాలు, ముక్కుని తళుక్కుమనే యర్ధచంద్రిక, మెళ్లో వోసన్నటి జాళువా పసిండిఛైను, ఈ మూడు అభరణాలున్నూ. ఆమెకు వస్తువులు దాల్చుటలోగల నిపుణత, నిసబు, వేనోళ్ల చాటుతాయి. యువతులయొక్క వయస్సు తూచా చెప్ప సాహసించరాదు. పదునెనిమిదేళ్ళ కిటో యేణ్ణర్ధమో అటో యేణ్ణర్ధమో వుండవచ్చు.

శ్రీ కృష్ణమోహన్‌నూ శ్రీమతి విద్యుదమ్మాళ్‌ను ఒకరి ప్రక్క వొకర్ని విలబెట్టిచూస్తే సరిసమానమైన రెండు అద్దాలను పక్కపక్కగాబెట్టి ఒకదానిలోని ప్రతిబింబాన్ని మతోదానిలో చూస్తూన్నట్టుంటుంది. కృష్ణమోహన్ నిశ్వాస విద్యుదమ్మాళ్ చెక్కిలిమీద ఆవిరిరూపమై చెమ్మగిల్లడం సఖులు కనిపెట్టి తుడవని గడియలేదు. పెళ్ళయి కార్యమైన ఋతువులో ఆ యిరువురున్నూ ఒక్కరన్నమోస్తరుగా సంచరించారు. ఊమాశివులైనా పక్క పక్కల్ని వేర్వేరు ఎగుడు దిగుడు రూపాల్తో కనిపించేరు, కాని వీరలాక్కాదు. ఒకరియెడద ఒర, ఒకరియెడద ఛురిక !

ముక్కోటి ఏకాదశినాడు విద్యుదమ్మాళ్ అసలు పార్థసారథి కోవెలకు వెళ్ళాలని ఉద్దేశించియుండలేదు. ఆమె స్వతస్సిద్ధంగా పురుషసంపర్కం అసహ్యించుకునే రూపసి. చిన్నప్ప

ట్నుంచీకూడా ఆమె వొళ్ళూ ఆమె కళ్ళకోసమే పుట్టినట్టు ఎంచుకొంటూ ఆమెను మరొకరు తగిలారా అంటే ఎదో తనలో తగ్గినట్లుగా భావించుకునే సున్నితపువ్యక్తి. ఆ కేటాయింపు టువిక్, క్రీగంటిచూపులో, కోటిగుణితమై, ఎదిగినకొద్దీ పెక్కు-మంది యువకుల్ని కవ్విస్తూవచ్చింది. కాని ఎవరికిన్నీ ఆమె సౌందర్యం చేజిక్కలేదు. కృష్ణమోహన్‌కు ఎట్లాదొరికిందో దొరికింది. యతడైనా ఓనెల ఆమెతో యప్పడికి గడపేడన్న మాటేగాని నిజంగా ఆమె నాజూకుతనాన్ని అర్థంచేసికొనివుంటా డని నేను యనుకోను. సూపులో చాయ, చాయలో మాయ, కప్పేనేది ఆపడుచు ఎప్పుడు కృష్ణమోహన్ను చూచినా. కృష్ణ మోహన్ అలా—"ఏమిటో నీవొంటిమీద వాలింద" ని ఎదో నెపంపెట్టుకు చేయి వేయవలసినదేగాని రూఢిగా నిబ్బరంగా ఎచేష్టా చేయలేకపోయేవాడు. పైగా యితరమగా ళ్ళామెవంక చూచినా, ఆమెమీదనుంచి రాసుకుపోయినా, గుడ్లు చింతనిప్పలు చేసుకు వాళ్ళవొంకచూచి మళ్ళీ వెంటనే చల్లార్చుకు యీామె వంక చూడవలసిందే ఖర్మ. అది వోవిధంగా విమర్శిస్తే "జెలసీ" కావచ్చునేమో. "జెలసీ" కానిపక్షంలో ? ఆమె సౌందర్యాన్ని రక్షిద్దామనే శిక్ష, ఆమె మానాన్ని కాపాడదామనే ఆకాంక్ష, సేవ, పరమావధి ! ఏం కాకూడదు ?

తగిన యువతి విషయంలో తగిన యువకుడుచేసే ప్రతి యోచన, సంకల్పించుకునే ప్రతి ఆశయం, అట్టిదికే ప్రతి ఆవేదన, వీట్నిగురించి వెయ్యిమంది వ్రాయసగాళ్ళుకూడి కలం కదల్చినా కాగితం చెరుపే. వెక్టికవులు ? వెక్టికథకులు ? కద్దంటూవున్నా, మీకు చేతకాదంటూవున్నా, మీరు అర్థం చేసికో లేదంటూవున్నా, యువతీ యువకుల ప్రేమతరంగాలకు వరవళ్లు

దిద్దబోయి వెక్కిరింపులుపాలు ఎందుకవుతారో నాకు బోధపడ కుండావుంది.

* * *

" అది మతంకాదు. మానవ సముద్రం. ఏముంది అక్కడ చూడ్డానికి ? మూకుమ్మడిగా జనసామాన్యంలోపడి లోపలకు పోతిమా ఊపిరాడదు. నేరాను, రానంటే రానేరాను " అంది విద్యుదమ్మాళ్ రాననడంలో మహావిద్యగా తలత్రిప్పు కుంటూ పైగా అంది—" వెచ్చ వెచ్చగా సముద్రతీరానికివెళ్ళి అక్కడ యిసకమీద కూర్చుంటే బాగుంటుంద " ని హెచ్చ రించింది. కృష్ణమోహన్—" ఇప్పుడా ? ఈయుదయప్పూటా ? ఈ పర్వదినం ఇసకరేణువులు మీద పోసికొంటూనా ?" అని బోధనవాదన ఆపి, ప్రేయసియొక్క కళ్ళల్లోకిచూస్తూ— " తెలుసు నాకు నీయిక్కట్టు. నేను నిన్ను జాగ్రత్త పెడతాగా! నా బుజపంజరం యిలా చాపి పెట్టనికోటగట్టి ఆ కోటలోకి మరెవ్వరున్నూ రాకుండా తిన్నగా నిన్ను తీసికొనివెళ్ళి ఆ స్వామివారిముందు నిలబెడతా రా !" అన్నాడు. " ఎందుకండీ మీకంత శ్రమ ?" అంది బాగుగా భర్త మనస్సు నొవ్వకుండా. " నీచేతను స్వామికి హారతి యిప్పిద్దామనివుంది. " " నాహారతి నేను సముద్రతీరాన్నుంచైనా యివ్వగలను. " " అదే హిందూ మతం అర్థంచేసికోనివాళ్ళ తెలివితక్కువ ఆర్భాటం. సముద్రపు టొడ్డున హోరుగాలిలో హారతి నిశ్చలంగా వొక్కనాటికీ వెలుగదు. హారతి నిశ్చలంగా వెలగాలంటే మనముఖం దేవునకు దేవునిముఖం మనకు కనిపించాలి. అంటే గర్భగుడిలో స్వామి సన్నిధానాన్ని నిలిచి హారతి యిచ్చినప్పుడే నిశ్చల

హారతిగా జ్యోతి నిలబడి వుంటుంది. మరెక్కడనూ నిలవదు. అందుకే జాలక(్రలుకూడా లేకుండా మనవాళ్ళు గుళ్ళు కట్టేరు" అన్నాడు కృష్ణమోహన్. "అయితే పదండి. కాని వొక్క కడమాట, నాకే ముప్పొచ్చినా మీదే ఆ తప్పు" అంది విద్యుదమ్మాళ్. ఆ కొపముక్క కృష్ణమోహన్ వినిపించుకోనే లేదు. యౌవననాడి అతనిలో "క్లాక్" లా టక్‌టక్ కొట్టు కుంటూంటే రెండు మూడేళ్ళనుంచి, ఎంత వొయ్యారంగా, ఎంత సద్యూటగా, ఎంత మోటుగా, ఎంత అట్టహాసంగా, గూటంలా గుడి వుత్సవాలు సందర్శించి వున్నాడో ?

* * *

ఆశయాలు ఎప్పుడూ మంచివే. అందులోనూ మత సంబంధమైన ఆశయాలు మరీ మంచివి. అందులోనూ హిందూ మత సంబంధమైన ఆశయాలకు ఇతరమత సంబంధమైనవాటికీ పోలికేలేదు. మతమన్నది మతంకోసమే పుట్టిందా అని అని పిస్తుంది ఏవొక్క భారతఖండపు వుత్సవం చూచినా, మను ష్యులు దేవుళ్ళతో మమైక్యమైపోతారు ఆరోజున. స్నానం చేస్తారు. బొట్టెట్టుకుంటూరు. కొబ్బరికాయలు, అరటిపళ్లు, సాం(బాణి, హారతికర్పూరం, అన్ని చేత పట్టుకుంటూరు. 'స్వామీ, మహానుభావా ! ఈ బొంది నీది. నీకై కైంకర్యం చేస్తూనా' నన్నట్టు (ప్రదక్షిణచేసి గుళ్లోకి పోబోతారు.

అక్కడే గలాటా :—రక్షణలేదు. వచ్చేదారి వుండదు. పొయ్యేదారి యగపించదు. లక్షమంది యా(త్రికులైతే లక్షమంది యదుక్కునేవాళ్లు, మటి లక్షమంది పుడుక్కునేవాళ్లు. పోలీసు

అన్వయమే. " గొంతు పిసికేస్తార " నీ, " గొంతుచుట్టూవున్న వస్తువులు దొంగిలిస్తార"నీ అర్థమిస్తూనే వుంటుంది ఆహెచ్చరిక. కాని ఏంలాభం ? పోయేవస్తువులు పోతూనే వుంటాయి. సొమ్మసిలి పడిపోయేవాళ్లు పడిపోతూనే వుంటారు. విద్యుదమ్మాళ్ యీ విపరీతపు విధినేతకు మినహాయింపు కాకూడదూ? ఎందుక్కావాలి ?

ఆమె మెళ్లో గొలుసు ఎవరో కత్తిరించినట్టయింది. చటక్కన వెనక్కు తిరిగి చూచుకునేలో ఆమె కాళ్ళమీద ఎవడో పడ్డట్టయింది. వాడు దొంగ. వీడు చెప్పరాని రోగిష్టి ముష్టివాడు. కృష్ణమోహన్ ఆలా చూచే యంతలో కత్తిరించ బడ్డ గొలుసు రోగిష్టి ముష్టివాని మెళ్లో పడింది. కృష్ణమోహన్ పైకితీయబోయినాడు. విద్యుదమ్మాళ్ విభుణ్ణి వారిస్తూ—" వద్దు! మనకువద్దు ఆ వస్తువు. మనము వెనక్కు ఇంటికి వెళ్ళిపోదాం. ఇది మతంకాదు మానవసముద్రమని తొల్తనే వక్కాణించాను విన్నారుకాదు. ఆ రోగిష్టిముండాకొడుకు ముట్టుకున్న ఈనాకాలు మీచేత్తో నరికివేస్తేనేగాని నాకు నిద్రపట్టదు. నేను భరించలేను. నాకు వెలపరమేస్తూంది. వెలపరమేస్తూంది " అని వాడిపోయిన తోటకూరకాడలా ఆలా కృష్ణమోహన్ బుజపంజరంమీదకు వొరిగిపడింది. కృష్ణమోహన్—" జలం! జలం! చల్లటి జలం!" అని అంటూనేవున్నాడు. విద్యుదమ్మాళ్ తెగిపోయిన తంత్రీతీగలా చుట్టుకుపోయింది కృష్ణమోహన్ చేతులకు. " ఇంటికి పోదాం! అండీ! ఇంటికిపోదాం! అండీ!" అంది పేలవపు టూపిరితో.

కృష్ణమోహన్ తానానాడు గొప్ప యపరాధం చేశానను కున్నాడు. నాటి యపరాధమే కాకుండా ఎన్నాళ్ళనుంచో తాను చేసిన యపరాధాల సంకలన ఫలితం నాడు తాననుభవిస్తున్నా ననుకున్నాడు. మెల్లగా విద్యుదమ్మాళ్‌ను అలా చేతులమీదకు లేవదీసుకున్న వాడై జనాన్ని—"తొలగండి నాయనా: తొలగండ" ని దారిచేసికుంటూ ఆ పార్థసారథిస్వామిని సందర్శించ కుండానే గుడి యీవలకు వచ్చేశాడు.

ఏ వాక్కుతూరి విద్యుదమ్మాళ్ ఆ గుడి గోపరంమీది బంగారు రేకు తళతళ తిలకించిందో మరి మూసినకన్ను తెరవలేదు.

జెనరల్ హాస్పిటల్‌లో ఇన్‌పేషంటుగా ఆమెను తప్పక చేర్చవలసి వచ్చింది తక్షణమున్ను.

ఆడవాళ్ళవార్డులో స్పెషల్‌రూమ్ తీసికొని యందులో ప్రవేశపెట్టించాడు కృష్ణమోహన్ తన భార్యను. హాస్పిటల్ ఏర్పాటులంటే తెలియని వాళ్ళెవ్వరూ? ఆడవాళ్ళకు ఆడ హంగులూ మగవాళ్ళకు మగ హంగులూ అన్నీ విచక్షణగావుండి అతి నీటుగా, అతి నిర్మలంగా, అతి పరిశుభ్రంగా వుంచబడి వుంటాయి. పల్లవాచరణలు సమేతం ధ్వనికాకుండా ఒకళ్ళ నొకళ్లు రాసుకోకుండా పూసుకోకుండా నడవాలి.

అటువంటి యేర్పాట్లవల్ల నో, యక్కడి లేడీడాక్టరు యొక్కయు ఆడదాదులయొక్కయు యత్యంతమైన నైపుణ్యం వల్లనో అచిరకాలంలోనే విద్యుదమ్మాళ్ తేరుకుంది. తేరు కుంటూ లనచుట్టూ పరికించి, తెల్లని గోడల్ని తెల్లని దిరీసుతో వున్న దాదిని తిలకించి—"అమ్మా! తల్లీ! శరీరరోగం

వివారించడానిగ్గాను మీరింత చక్కగా యింత ప్రశాంతంగా యీ వైద్యాలయం వుంచుతూన్న సందర్భంలో, ఎంత ప్రశాంత ముగా, ఎంత తొడితొక్కిడిలేకుండా వుంచవలెను చెప్పమ్మా! ఆత్మను రక్షించవలసిన పవిత్ర దేవాలయాలు, పూర్వజన్మ పంకిలాన్నికూడా ఇంకించవేయవలసిన గుళ్ళు, మతం పేరట వెలసిన మహా దివ్యస్థలాలు! అయ్యో; అయ్యో! మతం కాదది. మానవ సముద్ర కల్లోలమ" ని యట్టే తిరిగి కన్ను మూసుకుంది.

కృష్ణమోహన్ వసారాలో నిలుచుండి ఆ ప్రక్కనే సంచారం గావిస్తూన్న మగ నర్సుతో—"నీవున్నూ లోపలకు వెళ్ళకూడదు? అబ్బ ఎంతటి కట్టుబాటు ఇక్కడ?" అన్నాడు. మగనర్సు—"ఎందుకు లోపలకు వెళ్ళడం? ఏంచూడాలని?" అని యడిగాడు. "నాభార్య ఆమె! ఆమెను చూడాలనివుంది. ఆమె కెలావుందో తెలుసుకోవాలనివుంద" ని తలుపు తోసుకు పోబోయేడు గుళ్ళోకి చొఱబడే తన యలవాటుని కృష్ణమోహన్ అగపరుస్తూ, మగనర్సు ఆపి—"ఆమెకు ఫరవాలేదయ్యా! అలా సాహసించి తెఱవబోకు తలుపు. ఈ గదిలోకి తీసికొని రాబడుతూంటే చూచాను ఆమెను నేను. ఆమెకు ఫరవాలేదు. ఆమె చూపుల్లో విటమిన్లు ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్....లు అన్నీ ప్రసరించి వున్నాయి. ఆమె హార్టు టొమాటో. నీభార్యకు ఏమీన్నీ ఫరవాలేద" ని యివలకు లాగాడు.

కృష్ణమోహన్ చల్లగా తెల్లబోతూ వొత్తిగిల్లేడు. లేడీ డాక్టర్ అప్పుడేవచ్చి—"అయ్యంగార్! సార్! నీవు చాలా అదృష్టవంతుడివి. తొల్తి ఏస్పెక్సియా దోషం తగిలిందేమోనని

యనుమానించాను. కాని కించి దూపిరినొప్పిగా తేలిపోయింది. ఇంటికి తీసికొనివెళ్ళి సాయంకాలం బీచ్‌ని త్రిప్పు. అక్కడ 'ఒజోన్' అనే ప్రాణవాయువు బాగా పీల్చమను. బలం చేకూరుతుంది. గుళ్ళల్లోకి తీసికొని వెళ్ళకు. నీవున్నా పోబోకు. పోయినా గర్భగుడిలోకి చొఱబడకండ" ని హెచ్చరించింది.

అన్నింటికీ కృష్ణమోహన్ 'వల్లె' అన్నట్టు తలత్రిప్పుతూ భార్యను సురక్షితంగా ఇంటికి తీసికొని వెళ్ళివాడు. మరుక్షణ మందే సాయంకాలం మెరీనాకు ప్రయాణం గావించి యిసుక మీద కూర్చోబెట్టుకు ఒంటరిగా ఆమె కళ్ళల్లోకి చూచేడు. ఆమె చిరునవ్వు నవ్వుతూ—"ఆలా నాకేసి చూడకండి. సముద్రంకేసి చూడండి !" అంది.

కృష్ణమోహన్—"నేను చూడలేను, సముద్రం చూసి నప్పుడల్లా నాకు హాలాహలం జ్ఞాపకం వస్తుంది" అన్నాడు.

"నాకేసి చూసినప్పుడు ?"

"అమృత హారతి !" అన్నాడు. అప్రయత్నంగా. చల్లగా సముద్రపుగాలి వీస్తూనేవుంది.

.... .... .... .... ....

# చుంచన్న పరధ్యానం

ఎదోకథ చదివి—"గడ్డమీద పిచ్చుక, పిచ్చుకమీద రంథ" అంటూ పాడుతూ కొనుక్కున్న కారప్పూస పొట్లం దారిలోనే